# మనసులో మనిషి

## — విజయలక్ష్మీ మురళీధర్

ఛెంగు ఛెంగున లేడిపిల్లలా గెంతుకుంటూ ఇంట్లోకి వచ్చింది సుగుణ. రోజూ కంటే కాస్త ఎక్కువ హుషారుగా వుంది.

నా కోసం వెతుక్కుంటూ వంటింట్లోకి వచ్చింది ఆమె కళ్ళలో అర్థం తెలీని ఏదో మెరుపు

"ఏమిటంత హుషారుగా వున్నావు ఇవాళేం జరిగిందేమిటి?" ఆత్రుతగా అడిగాను.

"నేనే గెలిచాను" గర్వంగా అంది.

"అంటే?"

"ఆ మాత్రం అర్థం చేసుకోలేరా. ఆ సుందర్ చెంప ఛెళ్ళుమనిపించాను. అబ్బ నా అరచేతులు ఇంకా మండుతున్నాయి" అరచేతుల్ని వూదుకుంటూ అంది

నాకు కూడా ఏదో విజయాన్ని సాధించానన్న ఫీలింగ్ కలిగింది

ఆనందంతో సుగుణని గిరగిరా తిప్పాను.

"చూశారా ఆంటీ భార్యాబిడ్డలు వుండికూడా ఒక కన్నెపిల్ల చేయి పట్టుకునే ధైర్యం చేశాడంటే వాడినేమనాలి? ఇప్పుడు చెప్పండి ఎంతో బుద్ధిమంతుడనుకున్న ఆ సుందర్ది కూడా టిపికల్ మగబుద్ధి అవునా కాదా?" నన్ను నిలదీసింది సుగుణ

"ఓకే ఓకే నువ్వే గెలిచావు నువ్వు సాధించిన ఈ గొప్పపనికి రాత్రి నీకు స్వీట్ చేసి పెడతాలే" ఆమె సంతోషంలో నేనూ పాలు పంచుకున్నాను

సుగుణ తల్లిదండ్రులు నెలక్రితం దాకా మా పక్కింటి వాటాలో వుండేవారు ఆయనకి ట్రాన్స్ఫర్ అవడంతో. ఇంకా రెండు నెలల చదువు మాత్రమే మిగిలిపోయిన సుగుణని మాత్రం ఆప్తులమని నమ్మిన మా దగ్గర వదిలి వెళ్ళారు

ఎమ్ ఎస్ సి చేస్తున్న సుగుణ నాకంటే చిన్నదే అయినా. ఆమె భావాలు ఆలోచనలు చాలా మెచ్యూర్డ్గా వుంటాయి సునీల్గవాస్కర్ ఇంకా ఎన్ని సెంచరీలు కొడితే వరల్డ్ రికార్డు సృష్టిస్తాడు దగ్గిరనించీ ఏ వంటకం ఎలాచేస్తే ఎంతరుచిగా వుంటుందీ దాకా తెలిసివున్న సుగుణా ఆమె తెలివితేటలూ నన్నెప్పుడూ ఆకట్టుకుంటాయి

సుగుణకీ నాకూ కామన్ గుణాలలో ఒకటి మగాళ్ళంటే అంతగా పడకపోవడం

నేను రచయిత్రిగా మగాళ్ళ దురాచారాల్ని ఎత్తి చూపిస్తానన్న పేరయితే పడిపోయింది నా భావాల్నే కలిగివున్న సుగుణ నాకు పెద్ద అభిమాని అయిపోయింది.

నిజమే ప్రతి ఆడపిల్లా ఒకానొక స్టేజిలో మగాళ్ళమీద ద్వేషాన్ని పెంచుకుంటుంది

జ్ఞానం తెలిసినప్పటినించి, ఇంటిబయట అడుగు పెట్టినప్పుడల్లా మనసు కలత చెందే సంఘటనని రోజుకొక్కటయినా ఎదుర్కొంటుంది

రోడ్డు మీద నడుస్తూంటే కన్ను కొట్టేవాడిని, బస్సులో ప్రయాణం చేస్తుంటే రాసుకు రాసుకు మీద పడేవాడిని, ఆడది కనిపిస్తే చాలు ఏదో ఓ బూతుమాట అనేవాడిని ఎదుర్కొనే ఏ ఆడపిల్ల మాత్రం అలాంటి ద్వేషాన్ని పెంచుకోదు

జీవితం అంటే ఏమిటో అర్థం అయేదాకా ఆ ద్వేషం అలాగే వుంటుంది కూడా

అప్పుడప్పుడు నేనూ సుగుణా కూర్చుని నమ్ముకున్న భార్యాబిడ్డలుండగా వారికి అన్యాయం చేసి మళ్ళీ పెళ్ళి చేసుకునే మగాళ్ళని దుయ్యబడుతూ వుంటాం

ఆ విషయంలో మటుకు మాకు అభిప్రాయ భేదాలు లేవు

ఒకరోజు చిర్రు బుర్రులాడుతూ వచ్చింది సుగుణ దానికి ఫలాన గంగాధరం రెండో పెళ్ళి చేసుకున్నాడన్నదే కారణం అని తెలిసింది

కాని ఆ రోజెందుకో నాకు సుగుణని ఉడికించాలన్న బుద్ధి పుట్టింది

రెండో పెళ్ళి చేసుకునే మగాడినే తిడతావు కానీ అటువంటి వాడిని చేసుకున్న ఆడదానిని ఏమీ అనవేం అన్నాను

అనేమిటలా అంటారు అయితే మీ వ్రాతలన్నీ వుట్టివే నన్నమాట. మగాళ్ళని సపోర్ట్ చేస్తారేం అంది కోపంగా.

నేనన్నదాంట్లో అంత విడ్డూరం ఏముంది అన్నాను

విడ్డూరమే కాకనీ మగాళ్ళగురించి ఎన్నోసార్లు మీరన్నమాటల్ని మీరే కాంట్రాడిక్ట్ చేస్తున్నారండి


"ఒప్పుకుంటాను. ఏం జరిగినా మగాళ్ళదే తప్పు కాని రెండు చేతులూ కలిస్తేనే చప్పట్లు అన్నదాంట్లో ఎంత నిజం వుందో ఆలోచిస్తే అలా అనవు" కావాలనే మా సంభాషణ పొడిగిస్తూ పోయాను

"అంటే మీ ఉద్దేశ్యంలో మగా ఆడా ఇద్దరిదీ తప్పేనంటారు" ఇంకా ఆవేశపడిపోతూ అంది.

"అలా అన్ని ఏంగిల్స్లోంచి ఆలోచిస్తే తప్పులేదంటాను" కూల్గా అన్నాను.

"బట్ ఐ డోంట్ ఎగ్రీ విత్ యూ ఏ సంసారం విచ్ఛిన్నమయినా దానికి మగవాడూ మగబుద్ధీ మాత్రమే కారణం అంటాను" తన మాటకు తిరుగులేదు అన్నట్లు కంక్లూడింగ్ స్టేట్మెంట్ ఇచ్చేసింది.

**నిజంగా నేను సుందర్రావుని కొట్టలేదనీ, ఆ క్షణంలో నిజానికి నాలోని ప్రతి అణువూ అతని కౌగిలిని కోరుకుందనీ కొద్దినిముషాలు అతని వెచ్చని గుండెల మీద వాలిపోయానని చెబితే ఆంటి నన్ను క్షమించగలదా!**



నేనేం మాట్లాడలేదు ఇద్దరం మౌనంగా వుండిపోయాం చాలాసేపు

ఒకళ్ళ కళ్ళలోకి ఒకళ్ళం చూసుకుంటున్న మాకు నవ్వు వచ్చేసింది.

ఇంక ఆ టాపిక్ ఆపేసి వేరే విషయాల మాట్లాడుకున్నాం కాస్సేపు

ఆ రాత్రి నిద్రకుపక్రమించబోయే ముందు సుగుణ రూమ్‌లో ఇంకా లైటు వెలుగుతూ వుండటం గమనించాను

మంచం మీద పడుకుని. స్లో మ్యూజిక్ డెక్‌లో పెట్టుకుని తీక్షణంగా దేనిగురించో ఆలోచిస్తోంది సుగుణ

నన్ను చూడగానే కూర్చోమని సైగచేసింది

ఫరవాలేదులే అంటే ఆ కిల్‌ని ఆ మాత్రం విం హోవ్ని భరించవియుండి అంటూ చెయ్యి పట్టి లాగింది

అలా కొంటెగా మాట్లాడే సుగుణ నాకు చిన్నపిల్లలా కనిపించదు

ఏవేవో మాట్లాడుతూ మళ్ళీ మేము అంతక్రితమే మాట్లాడుకున్న విషయం మీదికి మళ్ళింది మా చర్చ

నేనేమి అనుకోకపోతే తనొక ఎక్స్‌పెరిమెంట్ చేస్తానంది

అదేమిటో తెలుసుకున్నాక మతిపోయింది నాకు

మగవాడిది తప్పా ఆడవానిది తప్పా అన్న విషయాన్ని ఆ ఎక్స్‌పెరిమెంట్ ద్వారా నిరూపిస్తుందట

చాలా చాలా బుద్ధిమంతుడు అనబడే ఒక వ్యక్తిని తీసుకుని తనే ఆడదానిగా అతని మగబుద్ధిని టెస్ట్‌చేసి నిరూపిస్తానంది

అదేమీ మామూలు విషయంలా కనిపించలేదు నాకు

అటువంటి పిచ్చివేషాలు వెయ్యొద్దని వారించాను

అంతవరకూ నాకు పరాయిపిల్లగా కనిపించ

లేదు సుగుణ. కాని ఆమె తల్లి తండ్రుల చేతుల్లో జాగ్రత్తగా ఆమెని అప్పచెప్పేదాకా నేనెంత జాగ్రత్తగా వుండాలో నాకు తెలిసి వచ్చింది

మాకు నాలుగిళ్ళావతల వున్న సుందర్‌ని టెస్ట్ చేస్తానంది

సుందర్ అనగానే అతని రూపం గుర్తుకి వచ్చింది నాకు అతను నిజంగానే అందగాడు. కాలేజీ వస్తాదిలా వుంటాడు కాని దానిని మించిన బుద్ధిమంతుడు కూడా. అదే బుద్ధిమంతుడంటే మా డిక్షనరీ ప్రకారం పరాయి ఆడదాన్ని కన్నెత్తి చూడడు పెళ్ళయి రెండేళ్ళయింది చూడ ముచ్చటగా వుంటుంది ఆ జంట.

కానీ నా ఉద్వేగాన్ని, ఉద్రేకాన్ని ఖాతరుచేసే స్థితిలో లేదు సుగుణ

ఇది జీవితం. జీవితంతో ఆటలాడితే తీవ్రంగా పశ్చాత్తాప పడవలసి వస్తుందని బోధించాను.

నేనలా సలహా లిచ్చిన దానికి పర్యవసానం

నా మీదే పెండలు వేసింది.

రైటర్స్ ఎందుకూ పనికి రారంది. ఊరికే పేజీలు నింపి డబ్బు సంపాదిస్తారే తప్ప సిన్సియారిటీ వుండదంది

రచయిత్రులైతే మరీను నాలుగ్గోడల మధ్య కూర్చుని ఏదో ఒకటి రాసేస్తారు కానీ ఎడ్వెంచర్‌ని ఫేస్‌చేయరు భయం ఫేక్ట్స్ అస్సలు రాయరు అంతా ఊహించడమే. దాన్నే జీవితం అని పాఠకుల్ని నమ్మించేస్తారంది

తను చక్కగా ఓ ఎక్స్‌పెరిమెంట్ చేస్తాను. కిథ కూడా రాసుకోవచ్చు అంటుంటే, ఎంత రెజ్ తియ్యని నేను పిరికిదాన్నంది

అంతటి డేమేజింగ్ స్టేట్‌మెంట్స్‌ని ఎలా ఫేస్ చేయగలిగానా అనుకున్నా లోలోపల నిజమే నేమోనన్న గిల్టీ ఫీలింగ్ కూడా కలిగింది

సుగుణ చిన్నపిల్లేమి కాదు. ఆమె పట్టుదల అంతింతంటే తెలియనిది కాదు నేను అవునన్నా కాదన్నా తన చేయదలచుకున్నది చేసి తీరుతుంది

ఆమె అలా నిరూపిస్తే నాకూ ఏదో సాధించానన్న తృప్తి కలుగుతుంది

అతనికి ఎన్నో కండిషన్స్ పెట్టి ఒప్పుకున్నాను నాలుగురోజుల తరువాత

తను మేథమెటిక్స్ స్టూడెంటు అవడమూ, అతను మేథమేటిక్స్ లెక్చరరు అవడమూ నిజంగా కలిసొచ్చింది, ఎందుకంటే ఏవో ప్రాబ్లమ్స్ సాల్వ్ చేయించుకునే నెపంతో మెల్లిగా ఆ కుటుంబంతో స్నేహం పెంచుకుంది సుగుణ

అప్పటినించీ, ఈ పదిహేను రోజులూ ఏదో ఒకటి ఇంటరెస్టింగ్ సంగతులు చెప్పేది—సుగుణ

మొదటి నాలుగురోజులూ నిజంగానే అతను ఈమెతో మాట్లాడటానికి సిగ్గుపడ్డాడట

తరువాత మెల్లి మెల్లిగా కళ్ళలో కళ్ళు పెట్టి చూడటం. ఇంకాస్సేపు కూర్చోమనడం, తన ఇంట్లోనే భోజనాలు పెట్టడం. వీలయినంత సేపు సుగుణతో ఏకాంతంగా కూర్చుని కబుర్లాడటం, అతను సినిమాకి ఆహ్వానించి అతని చేతిని తాకించటం లాటి విషయాలు సరదాగానే ఉండేవి కాని, ఇన్నాళ్ళూ నేను పడిన టెన్షన్‌కి రిలీఫ్ నాకు ఈ రోజే దొరికింది.

సుందర్‌ని సుగుణ చెంపదెబ్బ కొట్టిందంటే అదేదో నేనే కొట్టినట్లుగా వుంది

కానీ నాకు సడన్‌గా గుర్తుకి వచ్చింది ఏం జరిగిందో చెప్పింది కానీ, ఎలా జరిగిందో సుగుణ చెప్పనే లేదు

అసలీ పిల్ల ఒక్క లెంపకాయే ఇచ్చిందో, ఇంకా ఏవైనా అనరాని మాటలే అని వచ్చిందో అన్న ఆందోళన తలెత్తింది నాలో.



గంధర్వులు

"గంధర్వులెలా వుంటారు?" అడిగాడు రాము

"గన్ ధరించి వుంటారేమో. నాకూ తెలీదు" అన్నాడు సోము

-కె భూపతి (తిరుమల)

ఎందుకో ఉదాసీనంగా కనిపించింది సుగుణ. అసలేం జరిగిందో విపులంగా చెప్పవే అన్నదానికి, మళ్ళీ మామూలు మూడ్‌లోకి వచ్చేసి హుషారుగా జరిగింది చెప్పసాగింది

"ఏమండీ ఆంటీ ఈ రోజు ఇంట్లో వాళ్ళావిడ లేదు నాతో ఏకాంతం ఎప్పుడూ కోరుకునే అతను ట్రిమ్‌గా తయారయి నా కోసం ఎదురు చూస్తున్నాడు నాకు ఏమిటో ఎబ్బెట్టుగా అనిపించింది.

ఏదో పాఠాలు చెబుతున్నానన్న నెపంతో నేను బుక్స్ ముందు పెట్టుకునేది ఆ బుక్స్‌నలా వదేసి నావైపే చూస్తూ కూర్చున్నాడు నేను సమ్స్ చెప్పమని రెండుసార్లు హెచ్చరించాను అయినా అలాగే చూస్తూ కూర్చున్నాడు. ఎందుకో ఆ చూపు వింతగా అనిపించింది

ఆంటీ మీరు నన్ను పిరికిదాన్నని అనుకోండి ఏమయినా అనుకోండి అతనలా చూస్తూంటే నాకు చాలా భయం వేసింది వెళ్ళొస్తానని లేచాను. ఇంకొంచెం సేపు కూర్చోఅన్నాడు అయినా లేచాను


అతను నా దగ్గరగావచ్చాడు సూటిగా నన్నే చూస్తున్నాడు అతని అరచేతుల్ని నా అరచేతులకి చేర్చాడు జెర్రులు పాకినట్లయింది తరువాత గజగజా వణికిపోయాను నేనంత ఛెంగా ప్రవర్తిస్తానని ఎప్పుడూ అనుకోలేదు

అంతే విసురుగా తన గుండెల దగ్గరికి నన్ను లాక్కున్నాడు

అది అతని మగబుద్ధి

నా ఆడబుద్ధి నాకు ఎక్కడలేని బలాన్ని ఇచ్చింది.

ఒక్క తోపు తోశాను అతన్ని. మళ్ళీ దగ్గరికి రాబోయిన అతన్ని ఆ చెంపా ఈ చెంపా వాయించేశాను. చూస్కోండి ఆంటీ ఈ దెబ్బతో వాడు ఇంకో ఆడదానివైపు కన్నెత్తిచూసే ప్రయత్నమే





ఫ్రీ

ఓ బట్టల షాపు ముందు ప్రకటన ఇలా వుంది

"జాకెట్ గుడ్డ కొన్న వారికి చీర ఉచితం"

"జాకెట్ గుడ్డ ఖరీదెంత?" అడిగాడు అప్పారావు

"మీటరు ఇరవై రూపాయలు" చెప్పాడు సేల్స్‌మన్

— వి. బి. నరసింహారెడ్డి (గుంటూరు)

చేయడు

నేనేమాత్రం ప్రేరేపించలేకపోయినా నన్ను లోబర్చుకోవాలని ప్రయత్నం చేశాడు

ఇప్పటికైనా నమ్ముతుంటారా? మగవాడిదే చెవిలాంటి అనీ. వెధవపని చేయడానికి ముందడుగు వేసేది అతడేనని.

సుగుణని దగ్గరగా తీసుకున్నాను. పిచ్చిపిల్ల జరిగినదానికి మనసు దెబ్బతిన్నట్లుంది. నావళ్ళో తలపెట్టుకుని అలాగే చాలాసేపు వుండిపోయింది.

అదింత వరకు నమ్ముకున్న మగవాడితో వున్న సంబంధాన్ని పవిత్రంగా చూసుకుంటుంది. నీతికి కట్టుబడి వుంటుంది. తనవారిని ఎంతో ప్రేమిస్తుంది.

కానీ మగవాడికి భగవంతుడు ద్రోహబుద్ధిని ఎందుకిచ్చాడో అతనికే తెలియాలి.

రెండు రోజుల తరువాత సుగుణకి ఏదో అమెరికా అబ్బాయి సంబంధం కుదిరేటుంది వెంటనే పంపించడానికి అన్నీ చకచకా చూసి సుగుణని వచ్చేనే విమానంలో వాళ్ళమ్మా నాన్నల దగ్గరికి పంపించేశాను.

ఏమీ తోచటంలేదు సుగుణ వెళ్ళిపోయాక మరీ బోర్ కొడుతోంది.

సుగుణ సామానులా మా దగ్గిరే వుండిపోయింది ఎలాగూ ప్యాక్ చేసి పంపేయాలి ఆమె సామానని సర్దుదాం అని ముందుగా పుస్తకాలని తెరిచాను

అబ్బ! డైరీ కూడా ఎంత నిర్లక్ష్యంగా వదేసింది? దాన్ని అందుకున్నాను. అదంతా సుగుణ దస్తూరీతో నిండి వుంది.

నా కళ్ళు తర్వాత ఒక పేజీ దగ్గిర ఆగిపోయాయి.

ఆంటీకి చెప్పని నిజాలు అని వ్రాసివుంది ఆ పేజీలో.

కుతూహలం పెరిగింది పరాయివాళ్ళ డైరీ చదవడం సభ్యత కాదు అయినా చదవడం మొదలుపెట్టాను.

నిజంగా నేను సుందర్రావుని కొట్టలేదని. ఆ సమయంలో నిజానికి నాలోని ప్రతి అణువూ అతని కౌగిలిని కోరుకుంటుంది. కొద్ది నిమిషాలు అతని వెచ్చని గుండెమీద వాలి వుండిపోయానని చెబితే ఆంటీ నన్ను క్షమించగలదా!

గొంతులో ఏదో అడ్డుపడినట్లయింది షాక్ తగిలాక నీరసపడిపోయినట్లుంది నా పరిస్థితి

ఏ పేజీ తిరగేసినా సుందర్ గురించి వ్రాసి వుంది. అతని గురించి అనుకున్న ఫీలింగ్స్ వ్రాసుకుంది. అవి ఎంత మధురంగా వున్నాయి.

అదే నా మగువ మనసు!

లోకం తల్లక్రిందులయినట్లుగా అనిపించింది.

❋